

# సూర్య

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 7 ఫిబ్రవరి 2025


## ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్ల విధుల్లో నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి,
- ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిడిపిఓ లతో కలెక్టర్ సమీక్ష,






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను హెచ్చరించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిడిపివోలు అంగన్వాడీ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్మాణంలో ఉన్నఅంగన్వాడీ భవనాల నిర్మాణం, టాయిలెట్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి.టాయిలెట్స్ కు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. కరెంట్ మీటర్ల కనెక్షన్లు ఏర్పాటుకై ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీ తో సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు సూచించారు.అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపిఓలు ప్రతిరోజు విధిగా తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు జిల్లాలో అంగన్వాడీ సూపర్వైజర్లు సిడిపివోలు తమ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకమీదట అలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని అన్నారు నారాయణఖేడ్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సంఘటన జిల్లాలో మరి ఎక్కడ జరగకుండా అధికారులు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . సుదిలాస్తులు ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను సురక్షితమైన భవనాలకు తరలించాలన్నారు. అంగన్వాడి సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో నిర్వహించాల్సిన సమావేశాలు, విధులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఎవరికి అప్పగించని బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని పోషణ అభియాన్ టీములను ఆదేశించారు.అంగన్వాడి కేంద్రాల్లో నిర్ణీత సమయానికి, క్రమం తప్పకుండా తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించాలని ఈ సమావేశాలకు సూపర్వైజర్లు, సిడిపిఓ స్థాయి అధికారులు క్రమం తప్పకుండా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసిడిఎస్ సిబ్బంది వారి విధులను బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయి బాబా, ఈఈ పి ఆర్ జగదీష్, మిషన్ భగీరథ ఈఈ పాష, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని సిడిపివోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## కొల్చారం మండలంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్




- ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృత పరచాలి

- నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచుకోవాలి డిజిటల్ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి




మిగతా 4లో


## చీకటి రాత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలు కనికరం లేని విద్యుత్ అధికారులు




మిగతా 5లో


## నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద

### 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు : పోలీస్ కమిషనర్ అనురాధ

సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్: జవహర్ నవోదయ విద్యాలయ IX & XI ప్రవేశ పరీక్ష, (ఎంట్రన్స్ టెస్ట్) జిల్లాలో ఉన్న (10) కేంద్రాల వద్ద సి.ఆర్.పి.సి 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని


మిగతా 4లో




## స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు



నంగునూర్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలతో, అబద్ధపు ప్రచారాలతో కల్లబొల్లి మాటలతో రాష్ట్ర ప్రజలు మోసపోయారని, నేడు మోసపోయి గోస పడుతున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ మండల సమన్వయ కర్త గుండు భూపేష్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి అన్నారు. వానాకాలం రైతు బంధు కు రాంరాం చెప్పి, యాసంగి రైతుబంధును కొన్ని గ్రామాలకే పరిమితం చేసి అందరికీ ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేసుకోవడం సిగ్గు చేటుగా ఉందన్నారు. గురువారం నంగునూరు మండలం నర్మెట, అప్పలాయచెరువు, మైసంపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ గవర్నమెంట్ పథకాల అమలులో వైఫల్యాలను ఎండగడుతూ సిద్దిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ కనకరాజు తో కలిసి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ అధిష్టానం, హరీశ్ రావు ఎంపిక చేసిన అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ఐక్యమత్యంగా కృషి చేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించుకొని హరీశ్ రావుకు కానుకగా అందజేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాల వారిగా పార్టీ పరంగా ఒకే అభ్యర్థిని పోటీకీ ఉండేలా ప్రతి కార్యకర్త సహకరించాలని, వారి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి, అజీజ్, బాబు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను

చేర్యాల మేజర్ న్యూస్ : కేజీబీవీ స్కూల్ చేర్యాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ షీ టీమ్ బృందం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుంది. చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు. ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి. తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు. తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి. చదువు ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకొని ఉద్యోగం సాధించిన వారే. నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందిలి. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను మాట్లాడుతూలి కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ గారి ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18




సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, మరియు ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి : మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి



మద్దూరు/మేజర్ న్యూస్ : పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేసేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటి యాదగిరి, నాయకులు మంతెన బాల్ రెడ్డి, చల్ల మహేందర్ రెడ్డి, గోలిపల్లి నర్సిరెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, చల్ల ఉపేందర్ రెడ్డి, హనుమారెడ్డి, భరత్ రెడ్డి, పోతుగంటి రవీందర్, రాగుల బాల్ నర్సయ్య, తౌటి రాములు, చంద్రయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ దూళ్మిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి అన్నారు. గురువారం దూళ్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను స్థానిక ఎన్నికల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరేే దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శవయాత్ర పై తేనెటీగల దాడులు

### - 40 మందికి గాయాలు - స్థానిక సిహెచ్ సి లో చికిత్సలు

### అస్వస్థ గురైన వారిని సిద్ధిపేటకు జిజిహెచ్ తరలింపు



మేజర్ న్యూస్,నంగునూర్: శవయాత్ర పై తేనెటీగలు దాడి చేసిన సంఘటన నంగునూరు లో గురువారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామానికి ముత్యాల రాజయ్య (70) ,అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. అతని అంత్యక్రియలను గురువారం నిర్వహించారు. ఇంటి దగ్గర నుంచి స్మశాన వాటికకు శవయాత్ర వెళ్తున్న సమయంలో గ్రామ శివారులోని చింతచెట్టు వద్దకు వెళ్లగానే ఒక్కసారిగా తేనెటీగలు లేసి శవయాత్రలో వెళ్తున్న వారిపై దాడి చేశాయి. ఈ దాడిలో మృతుని భార్య ఎల్లవ్వ తోపాటు సుమారు 40 మంది పై దాడి చేయగా వారిని వెంటనే 108 అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు అందించారు. తీవ్ర అస్వస్థకు గురైన మృతుని భార్య ఎల్లవ్వ మరో ఏడుగురు రాకేష్,(25), రాజెల్లయ్య( 70),చంద్రయ్య(65)భాగ్య లక్ష్మి,(48) లింగయ్య,(69)మంజుల,(38)ఉప్పలవ్వ(55)లతో పాటు మరికొంతమందిని మెరుగైన వైద్యం కోసం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ తేనెటీగల దాడిలో రాజెల్లయ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది.

## డి.సి.ఎస్ ద్వారా ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు : కడవేరుగు ఏఈవో సమజాత



చేర్యాల మేజర్ న్యూస్ :చేర్యాల మండలంలోని కడవేరుగు గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారిని ఏఈవో సమజాత గురువారం డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంటల వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాసంగి 2024-2025 నుంచి రైతులు సాగుచేసిన పంట వివరాలు డిజిటల్ క్రాఫ్ట్ సర్వే ద్వారా ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేపట్టడం జరిగిందన్నారు. రోజువారీగా గ్రామంలో ఆన్లైన్ వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఆన్లైన్లో పంటల వివరాలు నమోదు చేయడం ద్వారా పంటల కొనుగోలు విత్తనాలు ఎరువుల ప్రణాళికకు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సమజాత, రైతులు నరుకుల ప్రభులింగం ,నరుకుల వీరభద్రయ్య ,రాచకొండ మల్లేశం ,ఇప్పల బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్ సూర్య మేజర్ న్యూస్ : హైదరాబాద్ బంజారాహిల్స్ అపోల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రాయికొడ్ మండల పరిధిలోని శంషాద్దీన్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు (సీనియర్ జర్నలిస్టు) తొపాల రాములు సోదరుడు తోపాల గోపాల్ ను ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గురువారం నాడు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యుల తో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారు.

## నాగారం మున్సిపాలిటీ పాలక మండలి పదవీకాల ముగింపు
### మాజీ ప్రజా ప్రతినిధులకు ఘన సత్కారం



కీసర మేజర్, న్యూస్ (ఫిబ్రవరి 06)ః నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5 సంవత్సరాల పదవీకాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక 9వ వార్డ్‌లోని ఎస్‌వీ నగర్ రోడ్ నెంబర్ - 7 లో ఉన్న శ్రీ సాయి అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో స్థానికులు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి లని ఘనంగా సత్కరించారు. అలాగే, వివిధ వార్డుల కౌన్సిలర్లు మోకు రేణుక జగన్ మోహన్ రెడ్డి, కౌకుట్ల మమత కృష్ణా రెడ్డి, గూడూరు సబితా ఆంజనేయులు గౌడ్, అన్నంరాజు సుమిత్ర సురేష్, బీజ్జా శ్రీనివాస్ గౌడ్ లను కూడా కాలనీ వాసులు సన్మానించి, వారి ప్రజాసేవను కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్లు మాట్లాడుతూ, పదవులకు మాత్రమే వీడ్కోలు, కానీ ప్రజా సేవకు ఎల్లప్పుడూ ముందుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజలా నర్సింహా గౌడ్, కొత్త గోపాల్ రెడ్డి, సత్యం రాజు, చెండి శ్రీనివాస్, కేసిఎస్ రెడ్డి, మోడల నర్సింహా, యాకయ్య, చంద్రయ్య, నర్సింహా, రామ్ సుధాకర్, లక్ష్మణ్, శ్రీరాములు, జ్ఞానేశ్వరీ, రాజ్యలక్ష్మి, సతీష్ రెడ్డి, వీరయ్య, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాములు నాయక్ మృతి పార్టీకి తీరని లోటు
### ★ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : మండలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు రమావత్ రాములు నాయక్ మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. గురువారం అనారోగ్యంతో మృతి చెందిన రాములు నాయక్ మృతదేహంపై పార్టీ పార్టీ జెండాను కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పార్టీ ఎదుగుదలకు చేసిన కృషిని, సేవను గుర్తుచేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ స్వామి, గ్రామశాఖ కార్యదర్శి పాండు, రైతు సంఘం మండల నాయకులు వెంకటేష్, జర్నలిస్టు జెనిగె పాండు, డివైఎఫ్ఐ నాయకులు ప్రహ్లాద్, కృష్ణ, గ్రామస్థులు జంగయ్య, సుధాకర్, రవి, పరమేష్, హన్మంత్, జంగయ్య, శంకర్, పాండు, లచ్చు, భిక్షపతి, నరేష్, శ్రీకాంత్, రమేష్, రవి తదితరులు ఉన్నారు.

## గ్రామంలో త్వరితగతిన సమస్యల పరిష్కారానికి అధికారుల కృషి
### ★కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): గ్రామంలో సమస్యలను వెంటనే పరిష్కరానికి కృషి చేసినందుకు అధికారులకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని నేదునూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మన్యగూడలో కరెంట్ సమస్యతో మంచినీటికి ఇబ్బంది ఏర్పడడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్‌రెడ్డికి వివ రించగా వెంటనే ఆయన స్పందించి 24 గంటల్లోనే గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్ గౌడ్, లైన్‌మెన్ నర్సింహ, సిబ్బందితో సహకారంతో విద్యుత్ సమస్యను పరిష్కరించి మంచినీటి ఇబ్బందులు తీర్చిన అధికారులకు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, గ్రామ అధ్యక్షుడు బొర్ర సురేష్, సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, నారని యాదయ్య, ఎ.యాదయ్య, కె.నర్సింహ, దశరథ గౌడ్, ఎ.రాములు, మంగలి రాజు, అయుబ్‌బేగ్, చంద్రమౌళి, బుడ్డయ్య, భిక్షపతి, యాదయ్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మాడ్గుల మండలానికి మంచిరోజులొచ్చాయి

▶▶ మండల వ్యాప్తంగా రూ. **16**కోట్ల **10**లక్షలతో చేపట్టే, పూర్తిచేసిన వివిధ అభివృద్ధి పనులకు ఈనెల **10**న శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

▶▶ ముఖ్య అతిథులుగా హాజరవుతున్న మంత్రి సీతక్క, ఎంపి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలు ▶▶ వివరాలు వెల్లడించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు, ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలో మారుమూల ప్రాంతమైన మాడ్గుల మండలాభివృద్ధికి గత పాలకులు అరకొర చర్యలు చేపట్టగా ప్రస్తుతం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంచిరోజులొచ్చినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13నెలల్లోనే మాడ్గుల మండలాభివృద్ధికి ప్రభుత్వం కోట్ల రూపాయలను కేటాయించడంలో ముఖ్యమంత్రి తో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపుతున్నట్లు ఆయన వివరించారు. ఈ మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ మాడ్గుల వ్యాప్తంగా 16కోట్ల 10 లక్షల రూపాయల నిధులతో పూర్తిచేసిన, చేపట్టే అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దనసరి అనుసూయ (సీతక్క), నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఉదయం 9-30గంటలకు అందుగులలో డిఎమ్ఎఫ్ నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి వారు శంఖుస్థాపన చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఎస్‌డిఎఫ్ నిధులు 10లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి, సిఆర్‌ఆర్ నిధులు 10లక్షలతో చేపట్టే సిసిరోడ్డుకు, 2కోట్ల రూపాయల నిధులతో అందుగుల నుండి బొర్రగుండు వరకు బిటిరోడ్డు ప్రత్యేక మరమ్మత్తు, ఆధునీకరణ పనులకు, అదేవిధంగా ఒక కోటి 80 లక్షల రూపాయలతో అందుగుల నుండి పల్లెతాండ బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు అందుగుల గ్రామపంచాయతిలో మొత్తంగా 4కోట్ల 10లక్షల రూపాయల నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క చేతులమీదుగా శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం ఇర్విన్ గ్రామపంచాయతిలో 3కోట్ల 35లక్షల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు మంత్రి సీతక్క, ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు శంఖుస్థాపనగావిస్తారని, ఈ సందర్భంగా డిఎమ్ఎఫ్ నిధులు 15లక్షల రూపాయలతో చేపట్టే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, సిఆర్‌ఆర్ నిధులు 20లక్షలతో చేపట్టే సిసిరోడ్ల నిర్మాణానికి, అదేవిధంగా 3కోట్ల రూపాయలతో ఇర్విన్ నుండి కుర్మేడ్ శివారు వరకు చేపట్టే బిటిరోడ్డు మరమ్మత్తు పనులకు మంత్రి చేతులమీదుగా శంఖుస్థాపనగావిస్తారని వివరించారు. అదేవిధంగా మాడ్గుల మండల కేంద్రంలో 7కోట్ల 50లక్షల రూపాయల నిధులతో చేపట్టే అండర్‌డ్రైనేజీ నిర్మాణ పనులు, సిసిరోడ్ల నిర్మాణానికి మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు భూమిపూజ చేస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2గంటలకు కొల్కులపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు- మనబడి లో భాగంగా 30లక్షల రూపాయలతో నిర్మించిన రెండు అధనపు గదులకు, 18లక్షల రూపాయల నిధులతో నిర్మించిన డైనింగ్ హాల్ (భోజనశాల) కు మంత్రి చేతులమీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని బికెఆర్ వివరించారు. అదేవిధంగా 10లక్షల రూపాయలతో నిర్మించిన బాలురు, బాలికలకు మూత్రశాలలు, 15లక్షల రూపాయలతో నిర్మించిన ప్రహరీగోడ, గేటు నిర్మాణంతో పాటు వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో 20లక్షల రూపాయలతో నిర్మించిన లైబ్రరీ హాల్‌కు , దాతల సహకారంతో ఒక లక్షా యాబది వేల రూపాయలతో నిర్మించిన వంటశాల (కిచెన్ షెడ్డు)కు మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేస్తారని బి.కె.ఆర్ వెల్లడించారు. అదేవిధంగా కొల్కులపల్లి ఎస్సీ కాలనీలో సిఆర్‌ఆర్ నిధులు 20లక్షల రూపాయలతో చేపట్టే సిసిరోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు వారు శంఖుస్థాపనగావిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. ఈనెల 10న మాడ్గుల మండల పరిధిలోని అందుగులలో మొత్తంగా 4 కోట్ల 10లక్షల నిధులతో, ఇర్విన్‌లో 3కోట్ల 35లక్షల రూపాయల నిధులతో, మాడ్గులలో 7కోట్ల 50లక్షల నిధులతో, కొల్కులపల్లిలో కోటి 15లక్షల రూపాయల నిధులతో చేపట్టే, పూర్తిచేసిన అభివృద్ధి పనులకు మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేల చేతులమీదుగా శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని, ఈ కార్యక్రమాలకు ఆయా గ్రామాల ప్రజలతో పాటు కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులంతా హాజరై విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి కోరారు.

## ఏసీబీడీ వర్గీకరణలో మాలలకు అన్యాయం
### మాలమహానాడు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): ఎస్సీ వర్గీకరణలో మాలలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని మాలమహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...341 ఆర్టికల్ ను సవరించకుండా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వంతో తొత్తులుగా మారి సుప్రీంకోర్టుతో తీర్పు ఇప్పించి రాష్ట్రాల విభజన చేసే అధికారం కల్పించడం సిగ్గుచేటన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎంతమంది జనాభ ఉన్నారని ఆలోచించాలని, ఇది దేశసమస్య అయిన వర్గీకరణను రాష్ట్రాలకు అప్పగించారని, రేపు జిల్లాలను కూడా అప్పగించరని నమ్మకం ఏమిటనీ ఇదేనా రాజ్యాంగ వ్యవస్థ అని ప్రశ్నించారు. 2004 సంవత్సరంలో వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని కొట్టేసిన సుప్రీంకోర్టు 2024లో ఆగస్టు 1న రాష్ట్రాలకు అధికారం ఎలా కల్పించారన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్న కేవలం 19 లక్షలు ఉన్నారని గుర్తించడం సరియైనది కాదన్నారు. కులగణన తప్పుల తడకగా ఉందని, రాజ్యాంగ సవరణ చేయకుండా ఎలా అవకాశం ఉంటుందని మాలమహానాడు మండి పడ్డారు. కార్యక్రమంలో గుయ్యాని సామయ్య, గాదే యాదగిరి, యాలాల శ్రీనివాస్, పెరుమల్ల శేఖర్, గాదే కుమార్, కొలుకుల పాండు, పర్కిటి యాదగిరి, వేముల గణేష్, అంబాల రవి, భర్తికి రాజు, గడ్డం రమేష్, దయాకర్, పాశం శ్రీనివాస్ సెంగెం యాదయ్య, వీరస్వామి, కె.రాములు, భరత్ పి,రవీందర్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల లబ్దిదారులు నిరసన



కందుకూరు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 06): ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు ఇచ్చి స్థలాలు చూపించ కపో వడంతో లబ్ది దారులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆర్డీవో కార్యాల యంలో ఆవరణలో సీపీఎం మండల కార్యదర్శి ఆధ్వ ర్యంలో నాలుగు గంటలపాటు బైఠా యించారు. దీనితో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, తాహసీల్దార్ గోపాల్ సందర్శించి త్వరలో లబ్దిదారులకు స్థలాలు చూపిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అంకగళ్ల కుమార్, శ్రీనివాస్, శ్రీశైలం, అంజయ్య, సిద్దు, చరణ్, చంచల, అరుణ, ఇందిర్మ, జంగమ్మ, ప్రమీల, రాణి, అలివేలు, శోభ, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ నిరుగ్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించారు
### ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 06): ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుగ్యోగులను చేస్తున్న మోసానికి, బడ్జెట్‌లో తెలంగాణపై ప్రధాని మోదీ సర్కార్ వివక్షకు నిరసనగా యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను ఛిబ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ భవన్ వద్ద నిర్వహించిన ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమానికి ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ హాజరయ్యారు. నిరుద్యోగులను ఉద్యోగాల పేరిట ప్రధాని మోదీ మభ్యపెట్టి మోసం చేశారని, బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం చేశారని వినోద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



## బీసీ కులగణన చారిత్రాత్మకం

**- మాటల్లో కాదు చేతల్లో చూపిన నాయకుడు రేవంత్ రెడ్డి**
**- తెలంగాణలో పెరగనున్న బీసీల రాజకీయ అవకాశాలు**
**- బీసీ లోకమంతా కాంగ్రెస్ పార్టీకి, సీఎం రేవంత్ రెడ్డికి -రుణపడి ఉంటాం :ముఖ్యమంత్రి ని కలిసి ధన్యవాదాలు తెలిపిన నీలం మధు ముదిరాజ్**



గజ్వేల్ మేజర్ న్యూస్: దేశంలో ఎక్కడ లేని విధంగా జనాభా ప్రాతిపదికన బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన బీసీ కులగణన చారిత్రాత్మకమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం హైదరాబాద్ జుబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో నీలం మధు సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలంగాణలోని బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ దశాబ్దాలుగా బీసీలలో రాజకీయ చైతన్యం ఉన్నా రాజకీయ ప్రాతినిధ్యం అవకాశం లేక చాలామంది బీసీలు నాయకులుగా ఎదగలేకపోయారని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బృహత్ సంకల్పంతో కులగణన ని చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీసీ వర్గాలకు కులగణన పట్ల ఇచ్చిన హామీని తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం మాటల్లో కాదు చేతల్లో చూపిస్తున్న దమ్మున్న నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో రానున్న రోజుల్లో బీసీ బిడ్డలంతా రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు లభిస్తాయని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెంచే దిశగా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక న్యాయం దిశగా అడుగులు వేస్తూ బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణ బీసీలమంతా రుణపడి ఉంటామన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పరమాన్నం పెడతం అని ఎన్నికల తరువాత పంగనామాలు పెట్టారు



**- 6 గ్యారంటీలు హామీలను అమలు చేయాలి.**
**- ప్రజాపాలన పేరుకే పరిమితమైంది.**
**: రాయికోడ్ మండలం. బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. దాదువై పవన్ కుమార్.**

రాయికోడ్,ప్రజాపాలన పేరుకే పరిమితమైందని, ఏ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందడం లేదని, రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు దాదువై పవన్ కుమార్ అన్నారు, ఈ సందర్భంగా పవన్ కుమార్. మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలు వెంటనే అమలు అమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ అబద్దాలతో అధికారంలోకి వచ్చి 420 రోజులైంది కానీ 4 పథకాలు కూడా అమలు కాలేదన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలో, ఏ ఒక్క గ్యారెంటీ సంపూర్ణంగా అమలు చేయలేదని యువనాయకుడు. పవన్ కుమార్ అన్నారు. అలాగే రైతులకు రైతు భరోసా 15000లు ఇస్తామని 12000లు ఇస్తామని చెప్పడమే కానీ కనీసం ఆ 6000లు కూడా ఇవ్వకుండా రైతులని ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. మొన్నటికి మొన్న 4 గ్యారంటీల అమలు అనీ లిస్ట్ లో పేర్లు చెప్పి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అంటూ ప్రజలను గారడి చేశారే తప్ప ఎక్కడ వాటిని అమలు చేయలేదన్నారు. దరఖాస్తుల పేరిట ప్రజలను ఆశల పల్లకీలో ఉంచి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూస్తున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క పథకం అమలు చేయకుండా, ప్రాజెక్ట్ లు కట్టకుండా ఈ 14 నెలల వ్యవధిలోనే ఒక లక్ష 40,000 కోట్ల అప్పు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కెసిఆర్ ఆనవాళ్లను లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చెపుతున్నారు. ఆనవాళ్ళు అంటే రైతు బంధు, రుణమాఫీ, 24 గంటల కరెంటు, దళితబంధు, బిసి బంధు, కళ్యాణ లక్ష్మీ, లాంటి పథకాలను ప్రజలకు అందించకుండా చేసి రాక్షస ఆనందం పొందుతున్నారని యువనాయకుడు పవన్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ పాలనను ప్రజలందరూ గమనిస్తున్నారని. రానున్న రోజుల్లో గ్రామ పంచాయతీ, ఎంపిటిసి, జెడిపిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ది చెప్తారని, రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యు-వనాయకుడు. దాదువై పవన్ కుమార్ అన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద
## 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ అమలు : పోలీస్ కమిషనర్ అనురాధ



పోలీస్ కమిషనర్ అనురాధ గురువారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 న ఉదయం 08.00 నుండి సాయంత్రం 4:00 గం: వరకు అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష జరుగు సమయములో పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పరీక్ష సమయంలో పెట్రోలింగ్ చేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్ష సమయానికి గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎటువంటి మానసిక ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

పరీక్షా కేంద్రాలు

**1 .గవర్నమెంట్ హై స్కూల్ బాయ్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.**
**2 .జిల్లా పరిషత్ హై స్కూల్ బాయ్స్ ప్రజ్ఞాపూర్.**
**3. సాయి జిడిఆర్ హైస్కూల్ గజ్వేల్.**
**4 .సెంట్ జోసెఫ్ గర్ల్స్ హై స్కూల్ గజ్వేల్.**
**5 .సెంట్ పీటర్స్ హై స్కూల్ తూప్రాన్ రోడ్ గజ్వేల్.**
**6 .జవహర్ నవోదయ విద్యాలయం వర్గల్.**
**7 .జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.**
**8. జడ్పీహెచ్ఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ గజ్వేల్.**
**9. తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ గర్ల్స్ ముట్రాజ్ పల్లి కేజీ టు పీజీ గర్ల్స్ ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్.**
**10 .సెంట్ మేరీస్ విద్యానికేతన్ ప్రజ్ఞాపూర్.**

## కొల్చారం మండలంలో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**● ప్రాథమిక సహకార సంఘం ● ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృత పరచాలి**
**● నాణ్యమైన ఎరువులు పురుగు మందులు అందుబాటులో ఉంచుకోవాలి ● డిజిటల్ క్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి**

కొల్చారం మేజర్ న్యూస్: కుల్చారం మండలం లో కలెక్టర్ విస్తృత పర్యటన, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఎరువులు పురుగుమందుల గోడౌన్ పరిశీలన, క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ బుకింగ్ తీరును వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రాథమిక సహకార సంఘం ద్వారా రైతులకు అందించే సేవలు విస్తృతపరచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కుల్చారం మండలంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి ప్రాథమిక సహకార సంఘం ఎరువుల గోడౌన్ ని తనిఖీ చేశారు. ఎరువులు నాణ్యత, పంట విస్తీర్ణానికి అనుగుణంగా రైతులకు సరిపడా





ఎరువులు అందుబాటులో ఉంచుకోవడం సంబంధిత వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసురం తండా కు సంబంధించి రైతుల పొలాలకు నేరుగా కలెక్టర్ వెళ్లి మండల వ్యవసాయ అధికారుల ద్వారా డిజిటల్ క్రాప్ బుకింగ్ సర్వే వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట సర్వే జిల్లాలో పగడ్బందీగా అమలు జరుగుతుందని, పంట డిజిటల్ సర్వేలో ద్వారా , పంటల విస్తీర్ణం, పంట దిగుబడి, పంట నష్టం, , సంబంధించిన సమగ్ర వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే ద్వారా పంటల ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. దీని కనుగుణంగా పంటలకు సంబంధించిన అవసరాలను గుర్తించవచ్చు అని పేర్కొన్నారు పంటల సర్వే ద్వారా . పంటల సాగుకు సంబంధించిన వివరాలను సేకరించి అంచనా వేయడంలో మండల వ్యవసాయ అధికారులు వారి పనిలో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ సంబంధిత మండల వ్యవసాయ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత



పాపన్నపేట మేజర్ న్యూస్: ఓ దుకాణంలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నార్సింగి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.అధికారులు కథనం మేరకు..నార్సింగి గ్రామంలో ఓ దుకాణంలో చౌక బియ్యం నిల్వ ఉన్నాయని సమాచారం రావడంతో పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులు కలిసి గురువారం దాడులు నిర్వహించారు.దుకాణంలో నిల్వ ఉంచిన సుమారు 39క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భవిత కళాశాలలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం డైరీ క్యాలెండర్ వితరణ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని స్థానిక భవిత జూనియర్ కళాశాలలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం 2025 సంవత్సరం డైరీ ని అందజేసిన వికారాబాద్ పట్టణ తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షుడు ఫర్వేజ్. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు, డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు మల్లేశం, నిలోత్పాల్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# పదవ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

● వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత శాఖ సమిష్టిగా విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.... ఈ నెల 10 వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం ఐసీసీ లోని మినీ సమావేశ మందిరంలో ఈ నెల 10 తేదీ న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం -2025 , పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ సందర్భముగా కల్లెక్టర్ మాట్లాడారు .జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలనే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని అన్నారు . ఫిబ్రవరి 10న కార్యక్రమ ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమం లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు , సంక్షేమ హాస్టళ్లలో డివార్మింగ్ ట్యాబ్లెట్ పంపిణీ పూర్తయ్యేలా చర్యలు




తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వేయాలని సూచించారు . నేషనల్ డి-వార్మింగ్ డే ను సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు అన్నింటిలో నూ ఒక నూడల్ అధికారిని నియమించాలని సూచించారు. తెల్లాపూర్ , అమీనాపూర్ , జి హెచ్ ఏం సి లాంటి అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా టాబ్లెట్ అందని పిల్లలందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వలసదారుల పిల్లలు, అనాథ పిల్లలు ఉన్న ప్రాంతాలు, శిబిరాలు, తక్కువ పారిశుద్ధ్య పరిస్థితుల్లో జీవించే సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఫిబ్రవరి 10న ప్రారంభమైన డీ-వార్మింగ్ కార్యక్రమం పూర్తయిన తర్వాత, చివరి విడత ఫాలో-అప్గా ఫిబ్రవరి 17న ద్వారా మిగిలిన వారికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు . మండల స్థాయి,మునిసిపల్ స్థాయిలలో అధికారులు కోఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేసుకోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు .ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుణి డాక్టర్.గాయత్రీ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా,బి సి సంక్షేమాధికారి జగదీశ్ ,డీఈఓ వెంకటేశ్వర్లు , సంబంధిత శాఖల అధికారులు, వివిధ ఎన్ జి ఓ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చీకటి రాత్రుల్లో జర్నలిస్టుల కుటుంబాలు కనికరం లేని విద్యుత్ అధికారులు

● సమాచారం లేకుండా మీటర్ల తొలగింపు ● విద్యుత్ పునరుద్ధరణకు డి డి చెల్లించాలి ● డబల్ బెడ్ రూం ఇచ్చారు
● విద్యుత్ మంజూరు మరిచారు ● మీటర్లు లేని డబల్ బెడ్ రూంలు ● భద్రత లేని జర్నలిస్టుల జీవితాలు ం
● పొంతన లేని విద్యుత్ అధికారుల వివరణ

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గొప్పలు చెప్పుకోవడానికేనా డబల్ బెడ్ రూంలు జర్నలిస్టులకు కేటాయించింది అనేది సర్వత్ర వినిపిస్తున్న చర్చ. సమస్యల సుడి గుండంలో జర్నలిస్టుల బతుకులు వెళ్లదీస్తున్నారు.వివరాలలోకి వెళితే జిల్లా కేంద్రంలోని కే సి ఆర్ నగర్ రెండు పడక గదుల పరిస్థితి గందర గోలంగా మారింది.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించారు.ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు లోపించడం వల్ల వర్షాకాలంలో గోడలు అన్ని తేమతో ఎప్పుడూ ఏ ప్రమాదం పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొంది. డబల్ బెడ్ రూంలు కొంతమంది జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ ఆ ఇండ్లకు విద్యుత్ మంజూరు లేదు. ఇండ్లు మంజూరు అయిన వారి పేరు మీద మీటరు ఇవ్వకుండా ఎక్కడిదో మీటర్ అమర్చి ఇప్పుడు ఈ మీటరు మీది కాదంటూ మీటర్లు తీసుకొని వెళ్ళడం విడ్డూరం.విద్యుత్ బిల్లులు పెండింగ్ ఉన్నాయంటూ వినియోగదారులకు ఎలాంటి సమాచారం లేకుండా మీటర్ల తొలగింపు తో గత 10 రోజుల నుండి చీకటి రాత్రుల్లోనే ఉండడం వల్ల పలువురు మండిపడుతున్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించినా మీటర్లు బిగించకపోవడం పై తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి.డి.డి లు కడితేనే మీటర్లు బిగిస్తామంటూ విద్యుత్ అధికారులు మొండిగా వ్యవహరించడంపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి.ప్రజలకు ,ప్రభుత్వానికి వారధిగా ఉంటూ కుటుంబాలను సైతం లెక్క చేయకుండా భద్రత లేని బతుకులు గడుపుతున్న జర్నలిస్టుల బాధలు వర్ణనాతీతం. డి డి ల పేరిట ఇదో రకం



దండుకోవడమా అంటూ పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

*విద్యుత్ అధికారుల వివరణ*

మీటర్ల తొలగింపు విషయాన్ని డిఈ నీ వివరణ కోరగా ఏ ఈ కి చెప్పాను ఏ ఈ నీ కలువుమని చెప్పడం జరిగింది. ఏ ఈ అందుబాటులో లేకపోవడం వల్ల చరవాణి ద్వారా ప్రశ్నించగా నాకేమీ తెలియదు డి డి లు కట్టాలి డి డి లు కడితేనే మీటర్లు ఇస్తామని చెప్పారు.ఏ డి నీ అడగండి అని ఏ ఈ చెప్పి సమాధానం దాటవేయడం విడ్డూరం. ఏ డి నీ ప్రశ్నించగా ఏ ఈ నీ అడగండి అని నిర్లక్ష్యంగా చెప్పడం జరిగింది. ఏ ఈ, ఏ డి చెప్పిన విషయాలు మరోసారి డి ఈ నీ చరవాణి ద్వారా వివరణ కోరగా నేను వారికి చెప్తానని అన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినగా ప్రకటించాలి - భరత్ నాయక్

సంగారెడ్డి మేజర్ న్యూస్ : సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవు దినగా ప్రకటించాలి అని బంజారా యూత్ ప్రెసిడెంట్ జాదవ్ భరత్ నాయక్ అన్నారు. బంజారా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి అని బంజారా యూత్ ప్రెసిడెంట్ జాదవ్ భరత్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కులాల పండగలకు సెలవు ఇలాగైతే ప్రకటిస్తున్నారో, అలాగే గిరిజన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఫిబ్రవరి 15న రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.



# తాహసిల్దార్‌కు సన్మానం మండల రేషన్ డీలర్ల అసోసియేషన్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: పదవి బాధ్యతలు చేపట్టిన తాహసిల్దార్ సుజాతను గురువారం మర్యాదపూర్వకంగా కలిసిన కుకునూరుపల్లి మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు పి.భాస్కర్ ఉప అధ్యక్షులు అబేద్ ప్రధాన కార్యదర్శి స్వప్న యాదగిరి శ్రీనివాస్ లు ,ఈ సందర్భంగా తాహసిల్దార్ కు మొక్కను బహుకరించి శాలువాతో ఘనంగా సత్కరించారు.

# అర్జున్ టీవీఎస్ షోరూంను ప్రారంభించిన హరీష్ రావు





రామచంద్రపురం మేజర్ న్యూస్: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు రామచంద్రాపురం పట్టణం అశోక్ నగర్ లోని అర్జున్ టీవీఎస్ షోరూంను గురువారం ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి షోరూమ్ను హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ను టీవీఎస్ మోటార్ కంపెనీ జనరల్ మేనేజర్ కెంద్రాజ్ జోషి, ఆటోమేటెడ్ వర్క్ షాప్ను విశాల్ విక్రమ్సింగ్, స్పేర్పార్ట్స్ కౌంటర్ను వరుణ్ గుప్తాలు ప్రారంభించారు. మా షోరూం ఓపెనింగ్కి పెద్ద మనసుతో వచ్చిన మాజీమంత్రి హరీష్ రావుకి, టీవిఎస్ కంపెనీ నుండి వచ్చిన పెద్దలందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాని టీవీఎస్ ప్రతినిధి అర్జున్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రం లో ఈనెల ఫిబ్రవరి 7వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు రావలసిందిగా కౌడిపల్లి గ్రామం శ్రీ గోకుల్ యాదవ సంఘం సభ్యులు మరియు గ్రామస్థులు కలసి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక తన క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుంట వస్తానని తెలినట్లు సంఘం సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కురుమ లక్ష్మణ్, రాందాస్పల్లీ శ్రీను, గొల్ల మల్లేశం, గొల్ల విఠల్, బి నవీన్, కొమరయ్య, బి కృష్ణ, పోల నవీన్ కుమార్, సందీప్ మరియు కౌడిపల్లి గోకుల్ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో అనంతరావుపల్లిలో దళిత యువరైతు ఆత్మహత్య..!





గజ్వేల్ మేజర్ న్యూస్: ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉన్నకొద్ది భూమిలో పంటసరిగా పండక, తెచ్చిన అప్పులు పెరిగిపోయి ఇచ్చిన వారికి ఏమిచెప్పాలో తెలియక, నిత్యం మానసికంగా కుమిలిపోతూ బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తన వ్యవసాయ భూమివద్ద చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన గజ్వేల్ మండలం అనంతరావుపల్లిలో జరిగింది. మృతుడు దార నాగరాజు(38)కు ఇద్దరు కొడుకులు పవణ్ కల్యాణ్(15), రాజు(12), భార్య రాజమణి (34)తో పాటు వృద్ద తల్లి పెంటవ్వ(75) ఉన్నారు. తనకున్న 30 గుంటల వ్యవసాయ భూమిలో పంటవేయటం వలన అప్పులు అధికమైతే సగం భూమిని అమ్మినా అప్పులు తీరే పరిస్థితి కానరాక పోవడంతో ఉన్న ఇద్దరు పిల్లల చదువులు ఎట్లా అనుకుంటూ ఇళ్ళులేకపోతే ఈ మద్యనే కొత్త ఇళ్ళు కట్టుకున్నాడు. ఆ ఇళు ్ళకు ప్రభుత్వ పరంగా ఎటువంటి సహాయం అందలేదు. మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు ఈ అప్పు ఉన్న అప్పుకు మరింతతోడై అధిక అప్పు కావడంతో ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకుంటూ గజ్వేల్ లో అడ్డాకూలీగా మారాడు. కానీ రెక్కల కష్టం మీద కుటుంబం నడవటం తలకుమించిన బారమైంది. ఇక అప్పులు తీర్చేమార్గం కనుచూపు మేరలో కుడా కనిపించకపోవడంతో ఏమిచేయాలో తెలువక మనసులో కొండంత బాధను దిగమింగు కుంటూ అందరు నిద్రపోతున్న సమయంలో తన వ్యవసాయ భూమి వద్ద చెట్టుకు ఊరేసుకొని తనవుచాలించాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరిగొండ స్వామి విజ్ఞప్తి చేశారు.

## చేర్యాలలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల. పట్టణ అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు మన్నే సత్య వర్ధన్ గారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ కు ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తదనంతరం మండల అధ్యక్షులు సంజీవులు మాట్లాడుతూ సకలజనుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ఈరోజు గ్రామీణ ఉపాధి హామీ పనులకు ,పేదవాడి సొంత ఇంటి కల ,ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకానికి గ్రామీణ సడక్ యోజనకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించడం అనేది మనం గర్వించదగ్గ విషయం అదేవిధంగా పేద ప్రజలకు మధ్యతరగతి ఉద్యోగులకు వార్షిక ఆదాయం 12 లక్షల లోపు పన్ను మినహాయింపు అనేది చాలా ప్రయోజకరమైన బడ్జెట్ కావున ఈ బడ్జెట్ను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు రాజకీయ లబ్ది కొరకు బిజెపి పై మరియు నరేంద్ర మోడీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ పై దుష్ప్రచారం చేయడం కాంగ్రెస్ విష ప్రవృత్తికి నిదర్శనం, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమై దాన్ని కప్పిపుచ్చుకునే ధోరణిలో బిజెపి పై విషప్రచారం చేయడం సరికాదన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బురుగు సురేష్ గౌడ్ .నర మహేందర్ రెడ్డి .కాశటి పండు పంగ సిద్దు లింగం. ఆవుల అజిత్ .మడికొండ శ్రీనివాసరావు . వడ్లకొండ వెంకటేష్ . కురారం బాల నర్సయ్య. బాల్ రెడ్డి. యాదగిరి గౌడ్. సురేందర్ గౌడ్. మల్లేశం .జాలిగామ రమేష్ . లక్ష్మీపతి. భాను కుమార్ . పండుగ రాకేష్ .శ్రీనివాస్ .వినయ్. మనీష్ . శ్రీనివాస్ . బుజ్జ కృష్ణ .వెంకట్. ప్రవీణ్ .తదితరులు పాల్గొన్నారు .

## గజ్వేల్ నియోజకవర్గం లో నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి

### - సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్ మేజర్ న్యూస్ : నియోజకవర్గం లోని జగదేవ్పూర్, మర్కుకు మండలాల్లో గృహ అవసరాలకు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత రెండు నెలలుగా మిషన్ భగీరథ నీటిని గ్రామంలో ప్రజలందరికీ అవసరానికి సరిపడా సరఫరా చేయడం లేదని అన్నారు. మర్కుకు మండలం దామరకుంట, కాశిరెడ్డిపల్లి, వరదరాజపురం, కర్కపట్ల, జగదేవ్పూర్ మండలం ఇటిక్యాల, కొత్తపల్లి, చాట్లపల్లి, వట్టిపల్లి, పలుగడ్డ, మాందాపూర్, కొండాపూర్ తదితర గ్రామాలకు నీటిని సరఫరా చేయడం లేదని వేసవి ప్రారంభం కాకముందే గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని కొండపోచమ్మ, మల్లన్న సాగర్ ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు ఉండగా గ్రామాలకు నీటి సరఫరా లో ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. గజ్వేల్ నియోజకవర్గం లోని అనేక గ్రామాలు పారిశ్రామిక ప్రాంతం గా అభివృద్ధి జరిగిన కొద్దీ గ్రామాల్లో పట్టణ వాతావరణం పెరిగిందని ప్రజలు రోజు వారి తాగడానికి, గృహ అవసరాలకు అవసరపడే విధంగా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో ప్రజలను సమీకరించి ఖాళీ బిందెలతో ఆర్డీవో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంటులోట్రోఫీని

### కైవసం చేసుకున్న ఆంథోనీస్ విద్యార్థులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయిలో తెలంగాణ టెన్నీస్ బాల్ క్రికెట్ అసోషియేషన్ వారు 2025, ఫిబ్రవరి. 2,3 తేదీలలో నిర్వహించిన ఫస్ట్ సౌత్ జోన్ నేషనల్ చాంపియన్ షిప్ 2025 క్రికెట్ టోర్నమెంట్ లో అండర్ 14 బాలురు, బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ క్రికెట్ జట్టుతో తలపడి తెలంగాణ జట్టు నుండి సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్, విద్యానగర్, సంగారెడ్డి విద్యార్థులు బాలురు, బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో గెలుపొంది, ట్రోఫీని కైవసం చేసుకున్నారు. తదుపరి న్యూఢిల్లీలో జరగబోయే జాతీయ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు అర్హత సాధించారు. ట్రోఫీని గెలుపొందిన బాలురు మరియు బాలికల క్రికెట్ జట్టులను సెయింట్ ఆంథోనీస్ పాఠశాల చైర్మన్ ఈ. ఆంథోనీ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రమీల, క్రికెట్ కోచ్ వి. కరుణాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కుళ్ళిన మృతదేహం లభ్యం



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలోని ఎస్సీ కాలనీలోని ఓ ఇంట్లో కుళ్లిపోయిన స్థితితో వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు స్థానికులు. పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన వడియారం మల్లేశం (48) భార్యా జ్యోతి పిల్లలతో గొడవ కారణంగా ఇంట్లో ఒంటరిగా జీవిస్తున్నాడు. మద్యానికి బానిసైన మల్లేశం గత కాన్ని రోజుల క్రితం చనిపోయినట్లుగా అనుమానిస్తున్నారు. గురువారం ఇంటి నుండి దుర్వాసన రావడంతో తలుపులు పగులగొట్టి చూడగా మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

## లకుడారం ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు డప్పులు పంపిణీ

### : జిల్లా బిసి అధ్యక్షుడు కందూరి ఐలయ్య



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వేల గొంతులు సభకు బిసి వర్గం సంపూర్ణ మద్దతు ఉంటుందని బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య అన్నారు.కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు గురువారం 15 డబ్బులు పంపిణీ చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నిర్వహించబోతున్న మహా స%శీ%స్కృతిక సభ లక్ష డబ్బులు వెయ్యి గొంతుకులకు సభ కు బీసీ వర్గముగా సంపూర్ణంగా మద్దతిస్తూ ఎస్సీ సోదరులకు డప్పులు అందజేయడం జరిగింది.తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సీ సోదరులు మరియు బీసీ సోదరులు పాల్గొనడం జరిగింది.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రం లో గత శుక్రవారం నాడు ప్రభుత్వ హస్పత్రి ఎదురుగా బొలెరో వాహనం డికొన్న రోడ్డు ప్రమాదంలో చిపోయిన మద్దెల రాములు కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గురువారం నాడు పరామర్శించారు. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యుల తో అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భీమా ఐదు లక్షలు మరియు పెన్షన్ ను ఇప్పిస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ దుర్గా రెడ్డి, రాజీ రెడ్డి, పోల నవీన్ కుమార్, రుద్రప్ప, బిస పురుషోత్తం, ఎక్స్ వైస్ఎంపిపి బొడ్ల నవీన్ , సందీప్, రమేష్ , బి నవీన్, మనోహర్ రెడ్డి, మరియు కౌడిపల్లి బిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## రైతు సంక్షేమమే తమ ధ్యేయం

**- నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**



దుబ్బాకఆర్బీ. సూర్య మేజర్ న్యూస్: కూడ వెల్లి వాగు నుండి జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ తుంగ చెరువులోకి వెళ్లే కట్టు కాలువ గత మూడు సంవత్సరాల నుండి సరైన నిర్వహణ లేక గండ్లు పడి కాలువలో పిచ్చి మొక్కలు లేచి నీరు రాకుండా పోయిందని ఈ విషయాన్ని గ్రామ ప్రజలు గ్రామ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి జెసిబి ని పంపించి గండ్లు పూడ్చి కాలువలోని మట్టి పిచ్చి మొక్కలు గత మూడు రోజుల నుంచి తొలగింపజేసి కూడవెల్లి వాగు నుండి కట్టుకలువలోకి నీరు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి. మాట్లాడుతూ నియోజకవర్గ రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తదనుగుణంగా మల్లన్న సాగర్ నుండి కూడవెల్లి వాగులోకి నీటిని విడుదల చేయించడం జరిగిందని అదేవిధంగా జప్తి లింగారెడ్డిపల్లి గ్రామ చెరువులోకి కూడ వెల్లి వాగు నుండి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి మాజీ సర్పంచ్ చిలువేరు రామ్ రెడ్డి జిల్లా నాయకులు నిరంజన్ రెడ్డి భూపాల్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు చంద్రయ్య కనకయ్య తిరుమల్ కొండల్ రెడ్డి రాజిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జగనాథరెడ్డి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను ఆదుకోవడంమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యము

**- బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్ తో ఎల్ఓసి అందజేసిన దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**


CHIEF MINISTER'S OFFICE




దుబ్బాకఆర్బీ. సూర్య మేజర్ న్యూస్: నియోజక వర్గంలో బాధిత కుటుంబాలను ఆదుకోవడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రోజున హైదరాబాదులోని తన నివాసంలో తొగుట మండలం చందాపూర్ గ్రామానికి చెందిన శశాంక్ తండ్రి సంతోష్ గౌడ్ కు 2.50.000/- వేల రూపాయలు ఎల్వోసీ చెక్కును బాధిత కుటుంబానికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ఎల్ఓసి నిరుపేద కుటుంబాలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



మద్దూర్/మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతోపాటు ఏబిసిడిలుగా రిజర్వేషన్ అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడానికి హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి హాజరై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే బీసీ కుల ఘనన, ఎస్సీ వర్గీకరణ పై తీసుకున్నా నిర్ణయాలే నిదర్శనం అన్నారు. 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయని పనులను సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే ఓర్వలేకే అసత్యపు ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా బిఆర్ స్ నాయకులు అసత్యపు ఆరోపణలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేక మల్లేశం, మహిళా మండలి అధ్యక్షురాలు,జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, బోయిని శ్రీనివాస్, మహిళా మండలి అధ్యక్షురాలు గుండెగోని లలిత, మండల ఉపాధ్యక్షులు మనోహర్, పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామదుగు బాలరాజు, మద్దూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ హాలీ, మండల సీనియర్ నాయకులు ఇట్ట బోయిన కనక చంద్రం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్య మహేష్, మండల నాయకులు ఎర్ర బచ్చల శ్రీనివాస్, పుల్లూరి రాజు, అంబటి సుధాకర్, వేల్పుల ప్రకాశం, గుండెగోని మల్లేశం, బొడ్డు రవీందర్, భాస్కర్ గణేష్, పరిపూర్ణం వీరేందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవం



కొండాపూర్ మేజర్ న్యూస్ : దక్షిణ ఇండియా సంఘం మెదక్ అధ్యక్ష మండలం గంగారం. టేకులపల్లి మారేపల్లి ఫాస్టరేట్. టేకులపల్లి పాస్టరేట్. ఫిబ్రవరి 8 9 శని. ఆదివారాలలో పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నామని గంగారం మాజీ సర్పంచ్ నర్సింలు తెలిపారు. గంగారం టేకులపల్లి గ్రామాల మధ్య ఎత్తైన కొండపై 48 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు రెవ. పి .సత్యానందం దైవ సేవకునికి దైవ దర్శనం కలిగింది అట్టి దైవదర్శన ఫలితంగా నాటి నుండి ఆ స్థలము నందు ప్రభువైన ఏసుక్రీస్తు పరిశుద్ధ సిలువ గుట్ట జాతర మహోత్సవపు ఆరాధన లు జరుగుతున్నాయి మారేపల్లి. టేకులపల్లి. గంగారం. సైదాపూర్. అనంతసాగర్. రేజింతల్. మాందాపూర్. హరిదాస్ పూర్ సంఘాలు కలిసి జాతర మహోత్సవములను నిర్వహిస్తున్నారు. ఆరాధనలో దేవుడు మీ జీవితంలో మీ కుటుంబంలో కలిగించే మేలులను తలచుకొని కుటుంబ సమేతంగా పాల్గొని దేవుని మహిమ పరిచి కృతజ్ఞతార్పణలు చెల్లించి ఆశీర్వాదములు పొందుట ప్రభువు నామమున ప్రేమపూర్వకంగా జాతర కమిటీ సంఘస్తులు ఫాస్ట్ రేట్ ఆహ్వానిస్తున్నారు.

## గ్రామాల్లో త్రాగునీటి సమస్య

### తలెత్తకుండా చూడాలి



మద్దూర్/మేజర్ న్యూస్: గ్రామాల్లో వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని మిషన్ భగీరథ డి ఈ కృష్ణ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామాన్ని సందర్శించి నీటి ఎద్దడి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఏదైనా సమస్య ఏర్పడితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ ప్రవళిక పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ గౌడ్ సిబ్బంది మేడిచెల్మి యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 10,11 తేదీల్లో సంగారెడ్డి జిల్లా స్థాయి యువ ఖేల్ క్రీడలు






సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: నెహ్రూ యువ కేంద్ర - మై భారత్ సంగారెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్, సర్దార్ పటేల్ యువజన సంఘం సంయుక్తంగా భారత ప్రభుత్వం, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి కబడ్డీ, వాలీబాల్, షెటిల్ బ్యాడ్మింటన్, క్రీడా పోటీలు (పురుషుల మరియు మహిళా) యూత్ కేటగిరీ అండర్ 14-29 వయస్సు వారు మాత్రమే , సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం నందు , షెటిల్ బ్యాడ్మింటన్ కలెక్టరేట్ ఇండోర్ స్టేడియం నందు 10, 11 తేదీల్లోనిర్వహించడం జరుగుతుంది, సంఘం అధ్యక్షుడు శేష్కాంత్ గౌడ్ , జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, వాలీబాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మచ్చేందర్ మాట్లాడుతూ, జిల్లా లో ఉన్న కబడ్డీ,వాలీబాల్, బ్యాడ్మింటన్ కి సంభందించినటువంటి క్రీడాకారులు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు మరియు పాల్గొనదల్చుకున్న క్రీడా జట్లు నమోదుకు సంప్రదించాల్సిన నంబరు:- 9985351111

## మల్లికార్జున స్వామి జాతరకు సర్వం సిద్ధం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ మల్లన్న బస్తిలో మల్లన్న స్వామి జాతర ఉత్సవాలకు సర్వం సిద్ధం చేసినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి ఏటా స్వామి వారి జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కాగా రేపు మైలపోలు కార్యక్రమం, 8'న గంగపటం, 9'న మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, అన్నదానం, 10'న నాగవెల్లి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను జయప్రదం చేయాలని చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## చిన్నా కిష్టాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామాన్ని గురువారం సందర్శించిన ఎంపీడీవో రాంప్రసాద్ ఈసందర్భంగా మొదటిసారి గ్రామానికి విచ్చేసిన ఎంపీడీవోను సాదరంగా ఆహ్వానించిన గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,బిజెపి మండల అధ్యక్షుడు అనుముల సంపత్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,వైస్ ఎంపీపీ భగవత్,నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎంపిటిఓ కు ఘనంగా సన్మానించారు.అంతకుముందు గ్రామాన్ని సందర్శించి పలు సమస్యల గురించి ఎంపీడీవో దృష్టికి తీసుకోచ్చారు.సీట్ లైట్స్, పారిశుద్ధ మిషన్ భగీరథ వాటర్ సప్లై సమస్యలపై చర్చించారు.ఎంపీడీవో మాట్లాడుతూ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజా గౌడ్, సుధాకర్ రెడ్డి,సంతోష్ చారి,జైపాల్ రెడ్డి,భారాసా నాయకులు రాజా గౌడ్, సంతోచారి,భారతీయ జనతా పార్టీ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.